క్లుప్తంగా

ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి


అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తున్న ఎంపీడీఓ

జరుగుమల్లి: కుల గణన సర్వే, ఆరోగ్యశ్రీ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ కె.జలజాక్షి ఆదేశించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. జగనన్నకు చెబుదాం అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. జగనన్న కాలనీల్లో 85 గృహాలను వారంలోగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని చెప్పారు. సమావేశంలో ఈఓపీఆర్డీ ఎం.అంజలీదేవి, హౌసింగ్ అధికారి ఎస్కే సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు


చతుకుపాడులో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రేష్మి

జరుగుమల్లి: పల్లె ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ఇంటి వద్దనే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కామేపల్లి పీహెచ్సీ వైద్యురాలు జి.రేష్మి పేర్కొన్నారు. చతుకుపాడులో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 75 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. మంచానికే పరిమితమైన పలువురు రోగుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మందులు అందించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మెర్సీ, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ

పామూరు: వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ గురువారం స్థానిక అనిల్‌గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఏపీఎం రజనీకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి పార్టీ కనిగిరి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ హాజరుకానున్నారని చేయూత లబ్ధిదారులు, వలంటీర్లు విధిగా హాజరు కావాలని కోరారు.

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ గురువారం స్థానిక ఆర్ఎమ్మెస్ కల్యాణమండపంలో మధ్యాహ్నం 1.15 గంటలకు చేయనున్నట్లు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, ఏపీఎం జి.విద్యాసాగర్ తెలిపారు. అనంతరం వలంటీర్ల ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమానికి పార్టీ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ హాజరవుతారని, చేయూత లబ్ధిదారులు, వలంటీర్లు విధిగా హాజరుకావాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు కోరారు.

హాజీపురంలో ఇంటింటి ప్రచారం


హాజీపురంలో ప్రచారం చేస్తున్న నేతలు

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురంలో బుధవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డిలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంక్షేమ లబ్ధి గురించి వివరించారు. యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, కన్వీనర్ నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ గాయం సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు , సాల్మన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వచ్చేలా చూడాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీఓ

సీఎస్‌పురం(పామూరు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ జి.కృష్ణయ్య అధ్యక్షతన సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవిదృష్ట్యా గ్రామాల్లో నీటి సమస్య తలెత్తితే తమ దృష్టికి తేవాలని, ప్రజలకు నీటి బాధలు లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వైఎస్సార్ పీ జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బుజ్జి, సీఎస్‌పురం పీఎస్‌లు రాంప్రసాద్, జి.వాణి, ఆర్‌కేపల్లి సోముశశికళ, జి.సురేష్ పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం


వెన్నూరులో సచివాలయం ప్రారభిసున్న మంత్రి సురేష్


మేళతాళాల మధ్య భారీ ర్యాలీలో మంత్రి

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి, మంత్రి ఆదిమూలపు సురేష్
- కొండపి మండలంలో 8 గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. కొండపి మండలంలోని చోడవరం, వెన్నూరు, పేరిదేపి, కొండపి, నెన్నూరపాడు, అనర్లపూడి, చిన్న కండ్లగుంట పెద్ద కండ్లగుంట గ్రామాలల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా, హెల్తు, మిల్కు సెంటర్లను మంత్రి బుధవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలల్లో పనుల కోసం జన్మభూమి కమిటీల వద్ద పడిగాపులు కాస్తేనే పనులయ్యేవన్నారు. అంతే కాకుండా ఎవరో ఒకరు మృతి చెందితేనే కొత్త పింఛను వచ్చేదన్నారు. కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు అలయాలల్లో ప్రత్యేక పూజలు చేశారు. భారీ ర్యాలీగా వెళ్లి ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

కొండపిలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభం


కొండపిలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. కొండపి-మద్దులూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరచూ కార్యాలయానికి వస్తూ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ లబ్ధిని, అభివృద్ధిని ప్రజలకు వివరించి జగనన్ను ఆదరించాలని కోరారు.

ప్రతిపక్షాలకు కళ్లు పోయాయా?

అవినీతితో కళ్లు మూసుకుపోయిన టీడీపీ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే స్వామికి రాష్ట్రంలో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి కనుపడడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. టీడీపీ జమానాలో కేవలం గ్రాఫిక్సులకు పరిమితమయ్యారని దుయ్యబట్టారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని కొనియాడారు. ఎవరిది గ్రాఫిక్సో, ఎవరిది అభివృద్ధో ప్రజలు రానున్న ఎన్నికల్లో నిర్ణయిస్తారన్నారు.

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, జెడ్పీటీసీ మారెడ్డి అరుణ కుమారి రెడ్డి, వైస్ ఎంపీపీ కోటరాజు, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గర్నిపూడి రమేష్, సర్పంచి స్వర్ణ నవీన్, ఎంపీటీసీ మాదాల మాధవి, బొక్కసం సుబ్బారావు, పోటు శ్రీనివాసరావు, వాకా శ్రీకాంత్, స్థల దాత మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, వేముల ప్రసాదు, వేముల ధనలక్ష్మి, కల్లూరి మహేంద్ర చౌదరి, పెద్దినేని శ్రీనివాసరావు, వేముల వెంకట్రావు, పెద్దినేని రమణయ్య, షేక్ వన్నూరు, మాజీ సర్పంచి రమణారెడ్డి, రవీంద్రరెడ్డి, ముద్రగడ్డ శ్రీను, మాధవరెడ్డి, సర్పంచి సత్యం పంతులు, పెద్దకండ్లగుంట నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు


మాట్లాడుతున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్


వెలిగండ్లలో మాట్లాడుతున్న దద్దాల నారాయణయాదవ్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సచివాలయ వలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వలంటీర్లతో ఆత్మీయ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వలంటీర్లు సేవాభావంతో పనిచేసే సంక్షేమ వారధులని కొనియడారు. వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వం ప్రతి పథకాన్ని నేరుగా అర్హులందరికీ అందజేస్తుందన్నారు. ఎంతో ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కరోనా కష్టకాలంలో సైతం వలంటీర్లు ఎంతో ఉన్నతమైన సేవలు అందించారని కొనియడారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని వారికి వివరించాలని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుదని వెల్లడించారు. పొరపాటున తప్పు చేసి, చంద్రబాబు అధికారంలోకి వచ్చినా వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తారని వివరించారు. తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు వలంటీర్లంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీహరిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, ఎస్కే ఖాజా, అబ్రహం లింకన్, చింతం శ్రీను, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెలిగండ్ల: సంక్షేమ పథకాల అమల్లో వలంటీర్లదే కీలక పాత్ర అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేంత వరకు నిరంతరం కష్టపడాలన్నారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మీ, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, నాయకులు వై నాగూర్‌యాదవ్, రామన భాస్కర్‌రెడ్డి, కె.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా లక్షల కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో విజయానికి అందరూ కష్టించి పనిచేయాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, గృ హ సారధులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, రైతు భరోసా చైర్మన్ ఆదినారాయనరెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్
- యడవల్లిలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ ప్రారంభం


సచివాలయ భవన సముదాయాలను ప్రారంభిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని యడవల్లిలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ భవనాలను దద్దాల నారాయణ బుధవారం ప్రారంభించారు. సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, సర్పంచ్ గుంటుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసుల యాదవ్, అల్లాటిపల్లి శిరారెడ్డి, బత్తుల మాలీ యాదవ్, వంగేపురం జీవరత్నం, వట్టి వేళ్ల అంకమ్మ, కటికల వెంకటరత్నం, శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కొంపల పెద కాశయ్య, అంబటి మోషా, వి.కూరేషు, అట్లా వెంకటేశ్వరరెడ్డి, అన్నం అంకయ్య, కాసుల మల్లయ్య, వట్టివేళ్ల రంగబాబు, కొంపల వెంకటేశ్వర్లు, కాసు బాలయ్య, బొబ్బర్ధి రాజశేఖరరెడ్డి, శేఖర్‌రెడ్డి, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్స్ వినియోగంపై అవగాహన


వగ్గంపల్లెలో అవగాహన కల్పిస్తున్న సెక్టార్ అధికారులు


సోమరాజుపల్లిలో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ భవానీశంకర్


కె.ఉప్పలపాడులో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న సెక్టార్ అధికారి

పామూరు: ఓటర్లు ఈవీఎం, వీవీప్యాట్స్ వినియోగించి ఓటు వేయడం అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ అఫీసర్లు కేవీఎల్ శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, కె.కుసుమ అన్నారు. మండలంలోని వగ్గంపల్లెతో పాటు పలుగ్రామాల్లో ఈవీఎంల వినియోగం, వీవీప్యాట్స్‌పై బుధవారం పోలింగ్ కేంద్రాలలో సెక్టార్ ఆఫీసర్లు ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఈవీఎంల వినియోగంపై ఓటర్లకు వివరించి ప్రయోగాత్మకంగా ఓట్లు వేయించారు. ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, సచివాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓట్లు వినియోగించుకోడంపై అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ అధికారులు హరిక్రిష్ణ, రామక్రిష్ణ, వై.రమేష్ సూచించారు. మండలంలోని కోవిలంపాడుతోపాటు పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం, వీవీప్యాట్లద్వారా క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించారు. సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి, నారాయణరావు, గోను రాజశేఖర్‌రెడ్డి, ఎస్.ఆదినారాయణరెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

పీసీపల్లి: ఓటర్లు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఈవీఎం, వీవీపాట్‌లపై అవగాహన కల్పించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

సింగరాయకొండ(మర్రిపూడి): ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ భవానీ శంకర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఈవీఎం, వీవీప్యాట్ వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారి సుధాకర్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, వీఆర్‌ఓ వెంకటాద్రి, సచివాలయ సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

కొండపి(మర్రిపూడి): కొండపి మండలం కె.ఉప్పలపాడులో కమ్యూనిటీ హాల్ వద్ద ఓటర్లకు ఈవీఎంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సెక్టార్ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.నాయబ్ రసూల్ ఈవీఎంలో ఓటు వేసే విధానాన్ని వివరించారు. బీఎల్‌ఓ సిద్దయ్య, ఓటర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు


మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర్

పామూరు: ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరం లాంటివని, నాడు- నేడుద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ఉన్నాయని డిప్యూటీ డీఈఓ ఎ.చంద్రమౌళీశ్వర్ అన్నారు. మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం పాఠశాల హెచ్‌ఎం జి.కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఈఓ ఎ.చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఆ లక్ష్యాల సాధన దిశగా చదవాలన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు డిప్యూటీ డీఈఓను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం జి.కోటిరెడ్డి, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు, రామారావు, జె.గోవిందయ్య, షేక్.బాషా, బి.భాస్కర్‌రావు, ఏవీ సుబ్బరాజు, వై.రామచంద్రారెడ్డి, కోటేశ్వరరావు, ప్రసాదు, కె.నాగలక్ష్మి, పద్మ, పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 32 కుటుంబాలు చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మండలంలోని చాకిరాల పంచాయతీ తురకపల్లికి చెందిన 32 కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక సాధికారత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందచేసినట్లు చెప్పారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గోల్కొండ మస్తాన్, గోల్కొండ ఖాశింవలి, ముత్రాలపాటి మౌలాలి, ఖాశింసా, మూత్రాల పాటి తంగెళ్ల, ఎస్కే ఖాశిం వలి, ఎస్కే ఖాదర్‌వలి, గోల్కొండ ఖాదర్ ఉన్నారు.

అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సు

కందుకూరు: పౌర్ణమి సందర్భంగా ఈ నెల 23న అరుణాచల యాత్రకు ఏపీఎస్‌ఆర్టీసీ కందుకూరు డిపో నుంచి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ పెద్దన్నశెట్టి తెలిపారు.. 23 శనివారం సాయంత్రం 8గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. ఈ యాత్ర తిరుత్తిని, శివకంచి, విష్ణుకంచి, అరుణాచలం గిరి ప్రదర్శన, దర్శనం, గోల్డెన్ టెంపుల్, కాణిపాకం, వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చన్నారు. టిక్కెట్ ఒకరికి భోజనంతో కలిపి రూ.2,600గా నిర్ణయించామన్నారు. వివరాలకు 7382889870 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వినియోగదారులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ భవానీ శంకర్

సింగరాయకొండ(మర్రిపూడి): వినియోగదారులు ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే కల్తీని అరికట్టవచ్చని తహసీల్దార్ భవానీ శంకర్ పేర్కొన్నారు. సింగరాయకొండ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని సూచించారు. ఎంఆర్పీ కంటే అధిక ధరకు వస్తువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే అక్కడే నిలదీయాలని చెప్పారు. హాస్టళ్లు, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలను ప్రజాప్రతినిధులు విధిగా తనిఖీ చేస్తేనే ప్రభుత్వ పథకాలు సక్రమంగా లభిస్తాయన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ యన్నాబత్తిన అరుణ, డీటీ తన్నీరు వెంకటేశ్వరరావు, ఏఎస్‌ఓ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ మూర్తి, యన్నాబత్తిన చిన్నా, సోమిశెట్టి సురేష్, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి


ప్రచారంలో చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా, వైస్ చైర్మన్లు

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డియే మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ ఎర్రబల్లి దేవరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావులు మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యానుగుర్తు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. కౌన్సిలర్లు దాసరి మురళీ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మీరావలి, పులి రాజ, మూలే యోగిరెడ్డి, పాపసాని శ్రీనివాసుల రెడ్డి, నారాయణరెడ్డి, కనమర్ల కృష్ణారెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, భాస్కర్‌రెడ్డి, మన్సూర్, మున్నా, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీనివాసులనాయుడు, నాగూర్‌బీ, భారతీ, ప్యారిజాన్, నాగమణి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యత్వానికి కొనసాగిన నైపుణ్యతా పరీక్షలు


దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలిస్తున్న ఫిషరీస్ ఏడీ ఉషాకిరణ్

పామూరు: మండలంలోని నుచ్చుపొద ఫిషరీస్ సొసైటీలో జాలర్లుగా సభ్యత్వం పొందేందుకు అర్హత కోసం నిర్వహిస్తున్న ఐదు రకాల ప్రావీణ్యతా పరీక్షలు బుధవారం కొనసాగాయి. ఈసందర్భంగా నైపుణ్యతా పరీక్షలను జిల్లా ఫిషరీస్ ఏడీ అత్తోట ఉషాకిరణ్, పరిశీలకులు ఎస్.శ్రీనివాసులుతో కలిసి నైపుణ్యతా పరీక్షలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రెండో రోజు వల విసరడం, ఈతకొట్టడంపై నైపుణ్యతా పరీక్షలు నిర్వహించారు. సబ్ డివిజన్ కో ఆపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్, కనిగిరి ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ జి.రాము, ఫిషరీస్ అసిస్టెంట్ పోలు శ్రీనివాసరెడ్డి, ఏపీ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా బెస్తసంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓగూరి ఏడుకొండలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పొట్లూరి లక్ష్మయ్య, ఓగూరి నరసింహారావు పాల్గొన్నారు.

నేడు చెరుకూరులో మంత్రి సురేష్ పర్యటన

పొన్నలూరు: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం మండలంలోని చెరుకూరు గ్రామంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు చెరుకూరు గ్రామానికి చేరుకుని కొత్తగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని ఎంపీడీఓ కల్పన తెలిపారు.